# బతుకమ్మ

17 నవంబర్ 2024


## లోపలి కమ్మల్లో..


కవర్ స్టోరీ



ఈ మాయా గర్భం మోయనక్కరలేదు!

మానవ జాతి ఇప్పటివరకూ చూసిన అత్యద్భుత ఆవిష్కరణ ఇదే కావచ్చు! లేదా సమాజపు తీరునే మార్చేసే మజిలీగానూ మారవచ్చు!! ఇంతకీ ఏమిటీ కృత్రిమ గర్భం, అందులో ప్రయోగాలు ఎంతవరకు వచ్చాయి, వాటిని అమలు చేయడం సాధ్యమేనా, ఇక సవాళ్ల సంగతేంటి..?

8




7 నయా మాల్



14 నది ఎంత దూరం?

16 కథ..

24 జాయ సేనాపతి..

కార్వాన్ కబుర్లు



31


హవ్వ!

## ఆ తానుముక్కే!



**రెండు** దశాబ్దాలుగా అలరించిన ఓ పాటల పల్లకీ ఇటీవల బరువెక్కింది. ఓ గంధర్వుడు అస్తమించడంతో వారం వారం భారంగా మారిపోయింది. కొన్నేళ్లు వెనక్కి వెళ్తే.. ఆ కార్యక్రమంలో అందమైన పాటలు ఊరేవి. అమృత గళాలు వినిపించేవి. పోటీదారులు తీయగా పాడేవాళ్లు. ఆహూతులు, బుల్లి తెర వీక్షకులు చల్లగా ఆస్వాదించేవాళ్లు. అన్నిటికీ మించి సంగీత సంగ్రామాన్ని ఆ 'బాల'గోపాలుడు హుందాగా నడిపించిన తీరుకు ఆబాలగోపాలమూ పరవశించింది! పాటల మధ్యలో ఆయన మాటలు చెవులు రిక్కించి వినేవాళ్లు. పోటీదారులకు ఆయన మాటలు బాటలు పరిచేవి. కాలం గాయం చేయడంతో ఆ గాయకుడు మనకు కాకుండా పోయాడు. కానీ, ఆయన దూరమయ్యాడని మనకేనాడూ అనిపించలేదు. ఎందుకంటే.. ఆ గానలోలుడి గళంలోంచి పుట్టిన ఎన్నో పాటలు మనం నిత్యం వింటూనే ఉన్నాం, పరవశిస్తూనే ఉన్నాం. కానీ, ఆయన లేని లోటు ఈ ఒక్కచోట మాత్రం స్పష్టంగా గోచరిస్తున్నది.

సరదా కవ్వింతలతో కొత్తపుంతలు తొక్కిన ఆ కార్యక్రమం ఆయన లేమితో చింతగా మారింది. పాటగాళ్ల ప్రతిభ మాటేమో గానీ, ప్రయోక్త అతి వినయం బహు చమత్కారంగా అనిపిస్తున్నది. పైగా గోరంతలు కొండంతలుగా విశ్లేషిస్తున్న న్యాయ నిర్ణేతల వైఖరి హాస్యాస్పదంగా తోస్తున్నది. కార్యక్రమ నిర్వాహకులు దీనిని గమనించడం లేదోమో గానీ, సుమారు రెండు పుష్కరాలు పండుగ చేసుకున్న ప్రేక్షకులు మాత్రం.. పిదపకాలం అని సరిపెట్టుకుంటున్నారు. ఓ మోస్తరు పాడిన పోటీదారును కూడా న్యాయ నిర్ణేతలు ఆకాశానికి ఎత్తేస్తుండటం, ఆశువుగా, అతిగా వర్ణించే ప్రయత్నం చేయడం.. అప్పుడే ఉదయించిన గళాల భవిష్యత్తుకు గొడ్డలిపెట్టులా పరిణమిస్తున్నది. తొండ ముదిరి ఊసరవెల్లి అయినట్టు.. ఇటీవల సదరు కార్యక్రమం ప్రమాణాలు మరింత దిగజారాయి. సంగీత, సాహిత్య సమలంకృతంగా సాగాల్సిన పోటీలో అభినయవేదాన్నీ ప్రదర్శిస్తుండటం మింగుడుపడని అంశం. ఒకప్పుడు మిగతా అన్ని రియాలిటీ షోలకు భిన్నంగా సాగిపోతూ.. రియల్‌గా అలరించిన ఈ కార్యక్రమం.. ఆ తానుముక్కగానే మారిపోవడం సగటు అభిమానికి అశనిపాతమే!!

• కోబ్రా


ఈ సంచికపై మీ అభిప్రాయాలను మాకు తెలియజేయండి.

పోస్టు ద్వారా

బతుకమ్మ, నమస్తే తెలంగాణ, 8-2-603/1/7,8,9, కృష్ణాపురం, రోడ్‌నంబర్.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.

ఈ-మెయిల్ : sunmag@ntnews.com